క్లుప్తంగా

భవన మరమ్మతు పనులు ప్రారంభం



మరికల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ మరమ్మతు పనులను ఆదివారం తహసీల్దార్ సునిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయ భవనానికి అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో రేకుల షేడ్డుతో కూడి రెండు గదుల నిర్మాణం పనులు పూర్తిచేసి ఆర్ఐలకు కేటాయిస్తామన్నారు. అలాగే కార్యాలయం ఆవరణమంతా వర్షపు నీరు నిల్వకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. దీంతోపాటు కార్యాలయం కొత్త హంగులతో ఏర్పాటుచేసి బోర్డుఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, మీ సేవ నిర్వాహకులు శ్రీను, శేఖర్, డిలర్ రవి, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పట్టవా?



మాగనూర్: కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి రావడంతో రహదారులు ధ్వంసమవుతున్నాయి. ట్రాక్టర్లు కేజీవీల్స్‌తో రోడ్లపైకి రావొద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ యాజమానులు ఇష్టానుసరంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రోడ్లు ధ్వంసమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం యాసంగి వరి నాట్లు జోరుగా సాగుతుండటంతో ఈ సమస్య మరి ఎక్కువగా తయారైందని చెప్పవచ్చు. రోడ్లు కోతకు గురై బీటీరోడ్డు కాస్తా కంకర తెలి గోతులు ఏర్పడుతున్నాయి. ఇలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు స్పందించి ఇలాంటి వారిపై ప్రత్యేక నజార్ వేసి గుర్తించాలని వాహనాదారులు ప్రజలు కోరుతున్నారు.

ఉచిత డయాబెటిక్ పరీక్షలు

మక్తల్: పట్టణంలోని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. 150మంది రోగులకు పరీక్షలు చేశారు. 45మంది మధుమేహం ఉన్నట్లు గుర్తించారు. వీరికి డాక్టర్ ప్రహ్లాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతినెలలో ప్రజలకు ఉచిత సేవలను అందించన్నుట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు అంజన్‌ప్రసాద్, శ్రీనివాసులు, కర్నిస్వామి, రాజు లావిరెడ్డి, కట్ట వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి మృతిపై సంతాపం

ధన్వాడ: పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చప్రభాకర్ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందడంపై పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పద్మశాలి కులస్తుల అభివృద్ధికోసం నిత్యం కృషిచేసిన ప్రభాకర్ మృతితో తీరని లోటు ఏర్పడిందని సంఘం నాయకులు అన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బాలరాజు, మాజీ అధ్యక్షుడు బాలప్ప, శ్రీనివాసులు, భాస్కర్, బాలయ్య, నాగర్జున, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై చర్యలు తీసుకోవాలి

కోస్గి: పట్టణానికి చెందిన ఓ వర్గం యువకుడు ఫేస్‌బుక్‌లో మరో వర్గాన్ని కించపరుస్తూ పోస్టులు పెట్టడాన్ని నిరసిస్తూ ఆదివారం రాత్రి పలు సంఘాల ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. స్థానిక శివాజీ చౌరస్తాలో పాలమూరు- తాండూరు ప్రధాన రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. నాలుగు రోజులుగా పోస్టులు పెడుతున్న యువకుడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సదరు యువకుడిని అరెస్టు చేసే వరకు ధర్నా విరమించేది లేదని భీష్మించారు. అయితే ఆధారాలు ఇస్తే దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పడంతో ధర్నా విరమించి స్టేషన్‌లోకి వెళ్లి చర్చించారు.

కంప్యూటరీకరణ ప్రారంభం

కోయిల్‌కొండ: మండలంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఆదివారం కంప్యూటరీకరణను ప్రారంభించామని ఎంపీడీఓ జయరాములు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బందితో ప్రతి దరఖాస్తును కంప్యూటరీకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీఓ నజీర్‌అహ్మద్ పాల్గొన్నారు.



అసంపూర్తిగానే తరగతి గదులు

- నిర్మాణం మధ్యలోనే ఆగిన వైనం
- చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



అసంపూర్తిగా ఉన్న మాగనూర్ పాఠశాల



పునాది స్థాయిలోనే నిలిచిన మందిపల్లి పాఠశాల

మాగనూర్: మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న అదనపు తరగతిగదుల నిర్మాణం పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మండలంలోని ఐదు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించతలపెట్టిన అదనపుగదుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపుగదుల నిర్మాణం చేపట్టారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నిర్మాణపనులు కొనసాగించకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. దీంతో అసంపూర్తిగా ఉన్న గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపమైంది. అదనపు తరగతిగదుల నిర్మాణం కోసం కేటాయించిన ఫలితం లేకుండా పోయింది.

మండలంలో ఇలా..

మండలంలోని మందిపల్లి పాఠశాలలో దాదాపుగా 204మంది విద్యార్థులు ఉండటంతో 2012లో అదనపు గదుల నిర్మాణం కోసం రూ. 879792మంజూరు కాగా ఇందులో రూ. 1లక్ష మాత్రమే డ్రా చేసుకోగా మిగిలిన రూ.779792 వెనక్కి వెళ్లాయి. అదేవిధంగా మాగనూర్ ప్రాథమిక పాఠశాలలో 2011లో అదనపు గదుల నిర్మాణం ప్రారంభించిన ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఉజ్జెల్లిలో ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ కారణంగా మరోచోట నిర్మాణం చేపట్టిన అవి కూడా అసంపూర్తిగానే మిగిలి ఉన్నాయి. దీంతో తరచు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి భవన నిర్మాణపనులను పూర్తిచేయాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..



తమ పాఠశాలలో సరిపడా తరగతిగదులు లేక ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా అసంపూర్తిగా వదిలేసిన గదులకోసం ఏర్పాటుచేసిన సీకులతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అదనపుగదుల నిర్మాణం పూర్తిచేయాలి.

– కీర్తన, 6వతరగతి, మందిపల్లి

పనులు పూర్తిచేయించాలి..



అదనపు గదుల నిర్మాణపనులను అలాగే వదిలేసిన, ఇప్పటివరకు అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నత అధికారులు స్పందించి నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయించాలి.

– తిమ్మన్న, హెచ్‌ఎం, మందిపల్లి

పెండింగ్ భవనాలు పూర్తిచేయాలి



తమ పాఠశాలలో దాదాపుగా రెండు తరగతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులో అంగన్‌వాడీ కేంద్రం నడుస్తుంది. దీంతో చదువుకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ భవనాలను పూర్తిచేయాలి.

– అజయ్, విద్యార్థి మందిపల్లి

వివరాలు అందజేశాం..



మండల వ్యాప్తంగా ఏళ్లతరబడి తరగతిగదులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. అయితే ఈ విషయంపై పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు అందజేశాం. త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.

– వెంకటయ్య, ఇన్‌చార్జి, ఎంఈఓ, మాగనూర్

కులమతాలకతీతంగా ఉర్సు



రాయికోడ్‌లో మైబుస్వామి గంధోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

నర్వ: మండలంలోని రాయికోడ్‌లో కులమతాలకతీతంగా మైబుస్వామి ఉర్సు ఉత్సవాలను ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంధోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సుశీలశ్రీనివాసులు, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి గృహాల నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన గంధాన్ని ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విద్యుత్‌దీపాలంకరణతో అందంగా ముస్తాబుచేసిన మైబుస్వామి దర్గా వద్ద మైనార్టీ మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధాన్ని, చాదర్‌లను సమర్పించారు. భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ఊట్కూరు: మండల పరిషత్ భవనంలో సోమవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నారని, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

సీఎంను కలిసిన 'పేట' ఉద్యోగులు



నారాయణపేట రూరల్ : ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నెలరోజులు గడుస్తున్న సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ ప్రజలు ఆదివారం హైదరాబాద్‌కు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట రూరల్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న భానుప్రకాష్, పేట ఆర్టీసీ డిపోలో ఏడీసీగా పనిచేస్తున్న బాలయ్యలు వేర్వేరుగా రేవంత్‌ను కలిసి శాలువాతో సన్మానించి, బొకె అందించి అభినందనలు తెలిపారు. ఇరువురు సీఎం సొంత నియోజకవర్గంలోని మద్దూర్ మండలానికి చెందిన వారు కావడంతో ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



కమిటీలో పాల్గొన్న ఎమ్మార్పీస్ నాయకులు

ధన్వాడ: మండలంలోని ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఆదివారం జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊసు తిమయ్య, అధికార ప్రతినిధి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బసంత్, కార్యదర్శి కతలప్ప, కోశాధికారి బాలరాజు, సలహాదారులు కథలయ్య, చెక్కనర్సింహులుతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చింతన్‌పూవు నర్సింహులు, హన్మంతు, వెంకటయ్య, బాలయ్య, కృష్ణయ్య, రాజు, శంకర్, భారత్, సిద్దప్ప, తిప్పయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆరుబయటే వంట..



ఆరు బయట వంటచేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

నర్వ: మధ్యాహ్న భోజనం చేసే గదులు ఇరుకుగా ఉండడంతో వంట ఇబ్బందులున్నాయని కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వంట గదులను గతంలో ఉపాధినిధుల ద్వారా నిర్మించారు. ఈ నిర్మాణాలు ఇరుకుగా ఉండడంతో వంటలను కార్మికులు ఆరుబయటే చేస్తున్నారు. ఈ నిర్మాణాలకు గతంలో తక్కువ నిధులు కేటాయించడంతో అప్పటి కాంట్రాక్టర్లు ఇరుకైన గదులను నిర్మించి మమ అనిపించుకున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఆరుబయట వంటలు చేయకుండా అనువైన వంట గదులను ఏర్పాటుచేసి ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



నర్వ: మండలంలోని నాగిరెడ్డిపల్లిలో వేలాడుతున్న విద్యుత్ తీగతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామం పక్కనే ఉన్న పొలాల వద్ద చేతికి అందేంతా ఎత్తులో విద్యుత్‌తీగ వేలాడుతుందని వారన్నారు. ఈ తీగతో పొలంలోకి వెళ్లే రైతులకు, కూలీలకు నిత్యం ప్రమాదం పొంచి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్య శాఖ అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే సరిచేయాలని వారు కోరుతున్నారు.

ఉత్సాహంగా బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



విద్యార్థులతో మాస్టర్లు

మహబూబ్‌నగర్ (క్రీడలు): జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా సీనియర్ మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఫౌండర్ జి.కృష్ణయ్య చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెంపొంతుందని అన్నారు. సీనియర్ మాస్టర్ శివకుమార్, పీపీ రఘుపతి, డాక్టర్ ఖాజామైనోద్దీన్, బాలకృష్ణ, రామాంజనేయులు, ఇన్‌స్ట్రక్టర్ శ్రీధర్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అఖిలేశ్వర్‌రెడ్డి, పవన్, మహిమాన్విత, కళ్యాణ్ పాల్గొన్నారు.

విశ్రాంత తహసీల్దార్‌కు నివాళి

మహబూబ్‌నగర్ రూరల్: అర్బన్ మండల విశ్రాంత తహసీల్దార్ ఎంవీ ప్రభాకర్‌రావు శనివారం అర్ధ రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలోని చౌదరిగూడెం మండలానికి చెందిన ప్రభాకర్‌రావు వృత్తిరీత్యా చాలాకాలం మహబూబ్‌నగర్‌లోనే స్థిరపడి ఉద్యోగ సంఘం నేతగా గుర్తింపు పొందారు. ఆయనకు పలువురు నివాళి అర్పించారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితర ప్రముఖులు సంతాపం తెలిపారు.

బతుకు నానీలు పుస్తక ఆవిష్కరణ



పుస్తకావిష్కరణలో పాల్గొన్న దేశాయి ప్రకాష్ రెడ్డి

అమరచింత: బతుకు నానీలు పుస్తక ఆవిష్కరణ మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించినట్లు పట్టణానికి చెందిన రచయిత, యువకవి ఉప్పరి తిరుమలేష్ తెలిపారు. బతుకు నానీల పుస్తకాన్ని దేశాయి ప్రకాష్ రెడ్డికి అంకితమిచ్చారన్నారు. ఇప్పటి వరకు పలు పుస్తకాలను రచించానన్నారు. పట్టణానికి చెందిన యువకవి మంచి సాహిత్యంతో కూడిన నానీలను రచించడం సంతోషకమని దేశాయి ప్రకాష్‌రెడ్డి అన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

కోయిల్‌కొండ: ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాలలో ఇప్పటికే రెండు ప్రవేశపెట్టామని, త్వరలోనే మిగతా వాటిని అమలు చేస్తామని.. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని పేట ఎమ్మెల్యే చిట్టెంపర్ణికారెడ్డి అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిపల్లిలో ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి పరీక్షలు నిర్వహించారు. అనంతరం సూరారంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.రవీందర్, జగన్‌గౌడ్, విఠల్, ఖాజనవాస్, గౌస్, సత్యపాల్‌రెడ్డి, రామస్వామి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అయ్యప్పస్వాములు

నారాయణపేట రూరల్ : పట్టణం, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 280మంది అయ్యప్ప మాలాదారులు ఆదివారం శబరిమలకు తరలివెళ్లారు. 41రోజుల పాటు నిష్ఠతో దీక్షను పూర్తిచేసి అయ్యప్ప సన్నిధానంలో మాలా విరమణకు బయలుదేరారు. ఈ మేరకు వల్లంపల్లి శబరిపీఠం, యాద్గీర్‌రోడ్డులోని ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు అభిషేకం, అర్చన, హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గురుస్వాముల ఆధ్వర్యంలో శరణుఘోషల మధ్య ఇరుముడి కట్టి, అన్నదానం చేసి 40ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రత్యేక పూజలుచేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమెను స్వాములు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాకర్లభీమయ్య, వెంకటేష్, మల్లేష్, తిమ్మన్న, బాలాజి, కన్నయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ రాముడి అక్షతల పంపిణీ



ఊట్కూరులో అక్షతలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. పవిత్రమైన అక్షతలను ప్రతి ఒక్కరూ ఇండ్లలో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు యంగల్ రాములు, నరేష్ గౌడ్, వెంకటనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న వెంకటేష్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: గ్రామ పంచాయతీ సిబ్బందికి సంబంధించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి సి.వెంకటేష్ అన్నారు. ఆదివారం హన్వాడలో తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటయిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దర్పల్లి బాలకిష్టయ్య, ఉపాధ్యక్షులుగా గంగపురి, చెన్నయ్య, వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శిగా తిమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా భీమయ్య, శ్రీను, రాములు, రంగయ్యను ఎన్నుకున్నారు.

అంతరాలు లేని విద్య అవసరం



నివాళి అర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: అందరికి సమానంగా.. అంతరాలు లేని విద్య అవసరం అని, పేదలకు విద్యను దూరం చేయొద్దని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవి కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మహిళల హక్కుల కోసం, పేదల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. విద్యను ప్రభుత్వం ప్రైవేటీకరించే క్రమంలో పేదలు విద్యకు దూరం అవుతున్నారని, పేదరికం మరింత పెరగనుందన్నారు. నాయకులు హేమలత, సృజన, శ్రీనివాసులు, శివరాజ్, అజయ్, జయంతి, జావెద్, నాగవేణి పాల్గొన్నారు.

ముగిసిన బడిబాట కార్యక్రమం



మాట్లాడుతున్న సీఆర్పీ సౌమ్యరాణి

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన నాన్యమైన విద్యను అందిస్తున్నామని మధ్యలో చదువు మానేసిన పిల్లలను పాఠశాలలకు పంపాలని ఎంఈఓ భాస్కర్‌సింగ్ అన్నారు. ఆదివారం మండలంలోని తిప్డంపల్లిలో బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు, బడిబాట కార్యక్రమం ఆదివారంతో ముగిసిందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాన్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా సీఆర్పీ సౌమ్యరాణి ఇంటింటికివెళ్లి వివరాలను సేకరించారు. చదువు ప్రాముఖ్యతను వివరిస్తు విద్యార్థుల తల్లి, తండ్రులకు అవగాహన కల్పించారు.

కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి



మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్న సంస్థ సభ్యులు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌లో మూడు నెలలుగా రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే సహకారంతో చేపట్టిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి చేకూరుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అమరేందర్‌గౌడ్, సభ్యులు రవీందర్‌రెడ్డి అన్నారు. మూడు నెలల నుంచి 30మంది నిరుపేద మహిళలకు ఉచితంగా శిక్షణను ఇవ్వడంతో పాటు రూ.15వేల విలువ గల కుట్టుమిషన్‌ను కూడా ఉచితంగా అందిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఆసంస్థ సభ్యులు నరేష్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతు

ఆత్మకూర్: మిషన్ భగీరథ మేయిన్ పైప్ లైన్ లికేజీ అవ్వడంతో మరమ్మతులు చేపడుతున్నారు. గతవారం రోజులుగా ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి మరమ్మతులను పూర్తిచేసారు. గుంతల రోడ్డుపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సోమవారం రోజున గుంతను పూడ్చి వేయిస్తామని రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు రానివ్వమని కమిషనర్ నాగరాజు అన్నారు.